క్లుప్తంగా

మహాసభలకు రండి



బైక్ ర్యాలీ తీస్తున్న సీపీఎం నాయకులు

హుజూరాబాద్: సంగారెడ్డిలో జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం పట్టణంలో ఆ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. హుజూరాబాద్ బస్ డిపో నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు కొప్పుల శంకర్, కదిరే రమేశ్, దాట్ల రత్నాకర్, రాచపల్లి శంకర్, లింగయ్య, మాట్ల చిరంజీవి, రవి, మహేశ్, వెంకటేశ్, తిరుపతి, శ్రీధర్ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌ను వినియోగించుకోవాలి



చొప్పదండి: చదువు మధ్యలో మానేసినవారు ఓపెన్ ఇంటర్, టెన్త్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ రాష్ట్ర పరిశీలకుడు శ్రీనివాసరావు, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ నాగేశ్వర్‌రావు కోరారు. పట్టణంలోని ఓపెన్ స్కూల్‌లో తరగతులను ఆదివారం పరిశీలించారు. ఓపెన్ స్కూల్ తరగతులకు హాజరై ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈసందర్భంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవానంద్, భక్తు విజయ్ కుమార్, శ్రీనివాస్, రామకృష్ణ, సంజీవ్ పాల్గొన్నారు.

'తప్పుడు ఆరోపణలు చేయొద్దు'

జమ్మికుంట: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని, ప్రజల సహకారంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య అన్నారు. ఆదివారం మాట్లాడుతూ కాంగ్రెస్ మాట తప్పని పార్టీ అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఉచిత కరెంట్ అందించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ లోటుపాట్లను సవరిస్తూ పాలన సాగిస్తుందన్నారు. బీజేపీ నాయకులు అసత్య ప్రచారం మానుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామడుగు: సోషల్ మీడియాలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌పై అనవసర పోస్టులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం బీఆర్ఎస్ రామడుగు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శనిగరపు అర్జున్ ఆధ్వర్యంలో నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నాయకులు లంక మల్లేశం, పూడూరి మల్లేశం, తడగొండ అజయ్, రాజు, జుట్టు అంజయ్య, పురాణం రమేష్, అశోక్, శ్యాం, ప్రభాకర్, రాకేశ్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణమే లక్ష్యం



అఖిలపక్ష సమావేశంలో నాయకులు

గన్నేరువరం: మైలారం మైసమ్మగుట్ట నుంచి కరీంనగర్ వరకు మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణమే లక్ష్యమని బ్రిడ్జి సాధన కమిటీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ అన్నారు. బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలోని కల్యాణమండపంలో గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాలకు చెందిన నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. బ్రిడ్జి నిర్మిస్తే మూడు మండలాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, మైసమ్మ గుట్ట వద్ద భూములు పర్యాటక కేంద్రానికి ఉపయోగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా మండలంలోని శ్రీమానసాదేవి, శ్రీలక్ష్మీగణపతి, శ్రీ మల్లికార్జునస్వామితో పాటు అనేక ఆలయాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని బ్రిడ్జి నిర్మాణం కోసం ఏకగ్రీవ తీర్మానం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు ఇందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గన్నేరువరం, ఇల్లంతకుంట బీజేపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తిప్పర్తి నికేశ్, గంప వెంకన్న, అనిల్ సీపీఐ మండల కార్యదర్శి కాంతాల అంజిరెడ్డి, సీపీఐ(ఎంఎల్) నాయకులు బామండ్ల రవీందర్, మాజీ సర్పంచులు పురంశెట్టి బాలయ్య, గువ్వ వీరయ్య, సత్తయ్య, పుల్లెల రాము, వరాల సతీష్, మర్రి వెంకటమల్లు, గువ్వ పరుశురాములు, సుధాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక వికాసం



క్రీడా పోటీల్లో వాకర్స్

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్ క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వాకర్స్‌కు క్రీడా పోటీలు నిర్వహించారు. రన్నింగ్, వాకింగ్, షాట్‌పుట్, టగ్ ఆఫ్ వార్ తదితర పోటీలు నిర్వహించగా వాకర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యాన్ని పెంచడమే కాకుండా శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హాకీక్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, సామాజిక కార్యకర్త వర్దినేని రవీందర్‌రావు, తోట రాజేంద్రప్రసాద్, చింత శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్దన్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, ముక్తి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు రమేశ్, రిటైర్డ్ పీడీ కొన్ని రాజిరెడ్డి, పీఈటీ భాగ్యలక్ష్మి, వేల్పుల రత్నం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆదేశించినా.. సాగునీరందలే



సీతారాంపూర్ నుంచి వెళ్తున్న సాగునీటి కాల్వలో ఏర్పాటు చేసిన తూము



కెనాల్ నుంచి నీరు బయటకు రాకుండా మూసుకుపోయిన తూము

చిగురుమామిడి: మండలంలోని సీతారాంపూర్ ఊరచెర్వులోకి తోటపెల్లి సాగునీటి కెనాల్ నుంచి వచ్చే నీరు రావడం లేదు. ఐదేళ్లుగా చెరువులోకి సాగునీరు రాకపోవడంతో రైతులు సకాలంలో వరినాట్లు వేయడం లేదు. చెరువులో నీరు ఉంటే బావుల్లో యాసంగి నాట్లు సకాలంలో వేసే వారు. చెరువులో కావాల్సినంత నీరులేక యాసంగి సీజన్ వరి నాట్లు ఆలస్యం అవుతున్నాయని రైతులు ఆరోపించారు. కాగా ఇరిగేషన్ అధికారులు కెనాల్‌కు తూము సౌకర్యం ఏర్పాటు చేసినప్పటికీ బయటకు వెళ్లే మార్గం మూసుకుపోవడంతో నీరు బయటకు రావడం లేదు. కెనాల్ కింద నుంచి నీరు వెళ్తుండగా తూము నుంచి బయటకు వెళ్లే సాగునీటి ప్రదేశం ఎత్తుగా ఉంది. దీంతో నీరు బయటకు రావడం లేదు. అధికారులు ఇప్పటికైనా తూమును సరిచేసి చెరువుకు నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు గతేడాది ఫిర్యాదు చేసినట్లు మాజీ ఉపసర్పంచ్ మాంకాలి కొంరయ్య తెలిపారు. ఏడాది దాటినా ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని మంత్రి ఆదేశాలకు కూడా విలువ లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



హుజూరాబాద్: చదువు చెప్పిన గురువులతో 2001-02 విద్యార్థులు



హుజూరాబాద్: విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులతో విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హుజూరాబాద్/జమ్మికుంట/శంకరపట్నం: జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987-88, శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000, హుజూరాబాద్ పట్టణంలోని ఉషోదయ స్కూల్ 2001-02 పదో తరగతి విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల 1980-82 బైపీసీ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆయా పాఠశాలల ఆవరణలో, ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలో నిర్వహించిన కార్యక్రమంలో చాలా ఏళ్ల తర్వాత ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చదువుకున్న రోజుల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జమ్మికుంటలో విద్యా బుద్ధులు నేర్పిన గురువులు రామనాథం, విఠల్‌రావు, సత్యయ్య, బొందయ్య, బషిరోద్దిన్, ప్రస్తుత హెచ్‌ఎం నల్లగొండ సదానందంను శాలువాతో ఘనంగా సత్కరించారు. పాఠశాలలో చదువుతున్న 250 మంది విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. అనంతరం చదువు చెప్పిన ఉపాధ్యాయులు, అధ్యాపకులను ఘనంగా సన్మానించారు.



జమ్మికుంట: ఆత్మీయ సమ్మేళనంలో 1987-88 విద్యార్థులు



శంకరపట్నం:టీచర్స్‌తో 1999-2000 స్టూడెంట్స్



జమ్మికుంట: ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

నూతన కమిటీలు

జమ్మికుంట: పట్టణంలో వాసవీ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడు అయితు రమేశ్, ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీశ్, కోశాధికారి రేణిగుంట రాజుల ప్రమాణ స్వీకారోత్సవం క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణికుంట శ్రీనివాస్, గవర్నర్ ఇల్లందుల కిషన్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. సమాజ సేవలో వైశ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని, రాబోయే రోజుల్లో క్లబ్ సేవలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు తంగళ్లపెల్లి రాజభాస్కర్, రీజినల్ చైర్మన్ అయిత రమాదేవి, జిల్లా క్యాబినేట్ జాయింట్ సెక్రెటరీ గందె ప్రవీణ్, రమేశ్, రావికంటి నీలకంఠ, మధుబాబు, గుండా కేదారి, మాజీ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు వంగల ప్రవీణ్ కుమార్, ప్రధానకార్యదర్శి గుండా శ్రీనివాస్, కోశాధికారి కండెం వేణుతో జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ ప్రమాణస్వీకారం చేయించాని క్లబ్ రీజినల్ చైర్మన్ అయిత రమాదేవి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెర్సీ నగునూరి శైలజ, జిల్లా క్యాబినేట్ సెక్రటరి కేదారి మాట్లాడుతూ... నిరుపేదలకు సేవలందించడంలో క్లబ్ ఎప్పుడు ముందుంటుందని, నూతన కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు నగేశ్‌గుప్తా, ఇల్లందుల కిషోర్ పాల్గొన్నారు.

సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపిక



అర్పా యుస్రాను అభినందిస్తున్న అనంతరెడ్డి

కరీంనగర్‌స్పోర్ట్స్: పుదుచ్చేరిలోని ఓల్డ్ పోర్టులో ఈనెల 21 నుంచి 25 వరకు జరుగనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌కు కరీంనగర్‌లోని మానేరు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థి అర్ఫాయుస్రా ఎంపికైనట్లు మానేరు విద్యా సంస్థల ప్రిన్సిపాల్ జి.సరితారెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో అర్ఫాయుస్రా ప్రదర్శన రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి సాధించి సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైందన్నారు. ఎంపికైన విద్యార్థినిని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ఆదివారం అభినందించారు. కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి తోపాటు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అకాడమిక్ కో ఆర్డినేటర్లు, ఇన్‌చార్జిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



జెర్సీలు అందజేస్తున్న నాయకులు



వాలీబాల్ సామగ్రి అందజేస్తున్న పర్శరాంగౌడ్

క్రీడా సామగ్రి అందజేత

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో నిర్వహించనున్న వాలీబాల్ పోటీలకు అవసరమైన పోల్స్, నెట్, బాల్స్‌ను కాంగ్రెస్ పార్టీ రామడుగు మండల యువజన అధ్యక్షుడు అనుపురం పర్శరాంగౌడ్ ఆదివారం క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పూరెల్ల రాజశేఖర్, మామిడి దిలీప్‌కుమార్, మాదం శివ, రమేశ్, మునీందర్, సాయితేజ, సతీశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రికెట్ టీమ్ సభ్యులకు...

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న రాయల్స్ క్రికెట్ టీమ్ సభ్యులకు రూ.పదివేలు విలువ గల క్రీడాసామగ్రితో పాటు క్రీడాకారులకు అవసరమైన జెర్సీలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పెసరి రాజమౌళి అందజేశారు. ఈసందర్భంగా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మెరుగైన విద్య అందించడమే లక్ష్యం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్,డైరెక్టర్లు

జమ్మికుంట: పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో విజ్డమ్ జూనియర్ కాలేజీ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ విజయరవీందర్, వైస్ చైర్మన్ బండి అరుణప్రభాకర్, కరస్పాండెంట్ మల్లారెడ్డి, ప్రిన్సిపల్ విజేందర్‌రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా కాలేజీని ప్రారంభించామన్నారు. కళాశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయిలో జీవించేలా విద్యనందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చిగురుమామిడి: మండలంలోని సీతారాంపూర్ గ్రామశివారులో సాగునీటి కెనాల్‌లో గుర్తు తెలియని రైతులు పాడిపశువు కళేభరాన్ని వేయడంతో దుర్వాసన వెలువడుతోంది. నీటిప్రవాహంలో కొట్టుకువచ్చి టన్నెల్ వద్ద ఆగిపోయింది. కెనాల్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తుండటం వల్లే పశువుల కళేభరాలు వేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. టన్నెల్ వద్ద కళేభరాన్ని బయటకు తీయాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
మధుసూదన్‌రెడ్డి, డీఈఈ, సెల్ నంబర్: 9493353761

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



పొలాలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: మండలంలోని నారాయణపూర్ పంపు హౌజ్ వద్ద పంట పొలాలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరిశీలించారు. పంట పొలాలకు నీరు అందకపోవడంతో నారుమడులు ముదురుపోతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా సాగునీరు, విద్యుత్ సరఫరా చేసిందని, ఇప్పుడు రైతుల గూర్చి పట్టించుకోవడంలేదని విమర్శించారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలుచేయలేదని, రైతుబంధు ఇప్పటికీ అందించడంలేదన్నారు. వెంట నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యుడు

గన్నేరువరం: మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో సురక్ష ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ చొక్కారపు రాము కీళ్ల, నడుము, మెడ, కీళ్లవాతం, తొంటి, తదితర వ్యాధులకు సంబంధించిన సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బూర వెంకటేశ్వర్లు, భాను చైతన్యకు మెమొంటో అందజేసి వైద్యులను సన్మానించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలి



ఫిర్యాదు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శంకరపట్నం: మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కేశవపట్నం ఏఎస్సై సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. మందకృష్ణమాదిగను చంపుతానని రామ్మూర్తి పత్రికా ప్రకటన విడుదల చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. భవిష్యత్‌లో మందకృష్ణమాదిగకు హాని జరిగితే రామ్మూర్తిదే బాధ్యత అని, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆడెపు నర్సయ్య, కోడూరి మహేశ్, కలకోట సమ్మయ్య, చల్లూరి రాజేందర్, రామగిరి రాములు, ఆరెపెల్లి తిరుపతి ఫిర్యాదు చేశారు.

నియామకం

చొప్పదండి: బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా చొప్పదండి పట్టణానికి చెందిన గుండేటి శివశంకర్ నియామకమయ్యారు. ఈమేరకు బీజేపీ నాయకులు ఆదివారం శివశంకర్‌ను ఘనంగా సన్మానించారు. నియామకానికి కృషి చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, రాజన్నల రాజు, మంచికట్ల మల్లేశ్, చిల్ల శ్రావణ్, బత్తిని ప్రశాంత్, గుర్రం సమరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మండలంలోని గుమ్లాపూర్‌లో ఎలక్ట్రీషియన్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా రూపిరెడ్డి మనోహర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సామనపల్లి శ్రీనివాస్, కార్యదర్శిగా వెల్మ నందిరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఆమనగంటి శ్రీధర్, కోశాధికారిగా కట్టెకోల సంజీవ్ నియామకమయ్యారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి ఆదర్శ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు కొంకట ఎర్రపోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం కుటుంబానికి సంఘం తరుపున రూ.76,763 సైదాపూర్ పొదుపు సమితి అధ్యక్షుడు పైడిపెల్లి రవీందర్ స్థానిక పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు మడమడలక రాజిరెడ్డితో కలిసి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మ్యాదర స్వామి, డైరెక్టర్లు ముత్యాల ఓదెలు, మామిడి లక్ష్మణ్, వెంకటయ్య, విజ్జగిరి సంపత్, పెద్దపెల్లి రవీందర్, కత్తుల శ్రీనివాస్, కీసర వేంకటేశ్, వామసాని వేణు, కొంకట బాలయ్య, గణకులు పెండ్యాల గురువయ్య ఉన్నారు.

గ్రూకటింగ్‌తో సీసీ రోడ్లకు భద్రత

• కొత్త విధానం అమలు

కరీంనగర్‌రూరల్: పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు సీసీ రోడ్ల నిర్మాణంలో గ్రూకటింగ్ అనే కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. గతంలో సీసీరోడ్ల నిర్మాణ సమయంలో నాలుగైదు మీటర్ల దూరంలో రోడ్డు నడుమ రబ్బరు ప్యాడ్లు ఏర్పాటు చేశారు. అయితే వర్షానికి ప్యాడ్లు తడిసి చెడిపోవడంతో రోడ్డు న డుమ నీళ్లు చేరుతున్నాయి. వాహనాల రాకపోకలతో ప్యాడ్లు ఏర్పాటు చేసిన చోట సీసీ ఎగిరిపోయి గుంతలేర్పడుతున్నాయి. ప్యాడ్లకు ప్రత్యామ్నాయంగా ఇంజినీరింగ్ అధికారులు గ్రూకటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రతీ నాలుగు మీటర్ల దూరంలో కటింగ్ మిషన్‌తో రోడ్డు నడుమ ఇంచులోతు, చివరి ప్రాంతాల్లో రెండుఇంచుల లోతుగా కటింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉపాధిహామీ, ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీరోడ్లన్నింటికీ గ్రూకటింగ్ విధానం అమలు చేస్తున్నారు. భవిష్యత్‌లో రోడ్డు చెడిపోయినప్పుడు కటింగ్ చేసిన ప్రాంతాన్ని బిట్లుగా తొలగించి మళ్లీ కొత్త సీసీ వేసేందుకు వీలవుతుందని ఇంజినీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు.